# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 229 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 16 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## సీఎం రేవంత్‌తో మీనాక్షి, మహేష్‌కుమార్ భేటీ

### డీలిమిటేషన్‌పై కీలక చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ఉదయం సమావేశమయ్యారు. మధ్యాహ్నం వరకూ ఈ భేటీ కొనసాగగా.. ప్రధానంగా నామినేటెడ్ పదవుల భర్తీ, నియోజకవర్గాల పునర్విభజన , పార్టీ అంతర్గత వ్యవహారాలపై కీలకంగా చర్చించినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల తెలంగాణ వంటి దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం కలిగే అవకాశం ఉందన్న అంశంపై ప్రధానంగా చర్చించారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లను పెంచితే, అభివృద్ధి పథంలో ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, దీనిపై పార్టీ పరంగా చేపట్టాల్సిన పోరాటాలు, ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారం. అలాగే.. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు సీఎం ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్' పై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, ఎన్నికల సమయంలో చురుగ్గా పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పించాలని మీనాక్షి నటరాజన్ కోరారు. ఇప్పటికే పదవుల్లో ఉన్న కార్పొరేషన్ ఛైర్మన్ల పనితీరును బేరీజు వేసి, వారి పదవీకాలం పొడిగింపు లేదా కొత్త వారి నియామకంపై ప్రాథమికంగా


..మిగతా 2లో

# ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం

### నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ.. వాడీవేడీగా సాగనున్న సమావేశాలు








న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)

పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోదీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం

..మిగతా 2లో



## పేదల కోసం మెరుగైన వైద్య సేవలు

### సత్తుపల్లిలో ఒకేరోజు మూడు ఆసుపత్రులు ప్రారంభం..

### ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి

ఖమ్మం, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)

విద్య, వైద్య రంగాలలో భారీ పెట్టుబడులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లిలో రూ. 34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్ 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సత్తుపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు నేడు ఇదే నియోజకవర్గంలో ఒక 50 పడకల ఆసుపత్రి, మరో 30 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం, విద్యుత్ శాఖకు సంబంధించి పలు విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎకో టూరిజం ప్రాంతాన్ని

..మిగతా 2లో

## ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి

### 'ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలి'.. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)

ప్రజలందరూ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన కర్ణాటక, భారత్‌ను సాకారం కోసం 9 పనులు చేయాలన్నారు. కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠంలో గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, ఈ మేరకు 9 ప్రతిజ్ఞలు పాటించాలని

..మిగతా 2లో

## యుద్ధం ముగింపు దశకు వచ్చింది

### ఇరాన్ వివాదంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

### కానీ ఇంకా అక్కడ తమ పని పూర్తి కాలేదంటూ వెల్లడి

### రెండ్రోజుల్లోనే ఇస్లామాబాద్ వేదికగా రెండో విడత చర్చలు జరగబోతున్నట్లు స్పష్టం

2





## అండమాన్ సమీపంలో వలసదారుల పడవ బోల్తా

### చిన్నారులు, మహిళలు సహా 250 మంది గల్లంతు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)

వేరే దేశంలో మెరుగైన జీవనం కోసం అత్యంత ప్రమాదకరంగా పడవల్లో వెళ్తూ వలసదారులు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు తరుచూ చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి మధ్యధరా, అట్లాంటిక్, ఆసియా మార్గాల్లో ఇటువంటివి జరుగుతున్నాయి. తాజాగా, అండమాన్ సముద్రంలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ నుంచి మలేసియాకు కిక్కిరిసిన పడవలో వెళ్తుండగా.. ప్రమాదం జరిగింది. సముద్రంలో భీకర గాలులు, అలల ఉద్ధృతికి బోల్తా

..మిగతా 2లో

### డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి

## అన్యాయం చేస్తే ఊరుకోం

### అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు: బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక

### మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్

### బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)



నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో

..మిగతా 2లో

## ఖర్గే సీటుపై రేవంత్ కన్ను

### ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాట్ కామెంట్స్

### నియోజకవర్గాల పునర్విభజన చట్టాలు చేసింది కాంగ్రెస్ పార్టీనే

### బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

2

# ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం

**మొదటి పేజీ తరువాయి...**

స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ



సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు.

2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు.

2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించుకోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది.

తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

# పేదల కోసం మెరుగైన వైద్య సేవలు

**మొదటి పేజీ తరువాయి...**

పరిశీలన చేయడం జరిగిందని అన్నారు.

నేడు ప్రారంభమైన ఆస్పత్రులు ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్య, వైద్య రంగాలపై అధికంగా పెట్టుబడి పెడుతూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు 14 వేల అదనపు పడకలు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలు కూడా విద్య అందుకోవాలని లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. డిజిటల్ విద్యా, క్రీడలు, కల్చరల్ యాక్టివిటీస్ అందుబాటులో ఉండేలా ఆ స్కూల్స్ నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జెస్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షలకు పైగా విద్యార్థుల కోసం రాబోయే జూన్ 2 నుంచి అల్పాహార పథకం ప్రారంభిస్తామని తెలిపారు.

నైపుణ్య విద్య ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను మంజూరు చేసి యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అడ్వాన్స్ సెంటర్‌లను దానికి అనుబంధంగా చేయడం చేస్తున్నామని అన్నారు. ఏటీసీ సెంటర్లలో వివిధ కోర్సులు చేసే విద్యార్థులకు ప్రతినెల 2 వేల రూపాయల స్కాలర్‌షిప్ అందిస్తుందని అన్నారు. మన విద్యార్థులకు ఇక్కడే కాకుండా విదేశాలలో కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా టామ్ కామ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆహార కొరత లేకుండా కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ప్రతినెలా సరఫరా చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ ఆధారితమైన జిల్లా అని, ఇక్కడ రైతుల కోసం గత కాంగ్రెస్ హయాంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించి ఆయకట్టు తీసుకొని వచ్చామని, నేడు మన ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున నీటి వసతి కల్పించడం కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టిందని, ప్రస్తుతం జిల్లాలో 3,40,000 ఎకరాలకు ఆయకట్టు ఉంటే, అదనంగా మరో 3 లక్షల 16 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు నీరు అందించేందుకు ప్రభుత్వం 2500 కోట్లు విడుదల చేశామని అన్నారు.

మన రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. పేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నేరుగా 5 లక్షల రూపాయలు విడుదల చేస్తుందని, దేశంలో ఎక్కడ ఇటువంటి పథకం అమలులో లేదని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పురోగతి ఆధారంగా ప్రతివారం నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. పులి గుండాల చెరువు, కనకగిరి హిల్స్ ప్రపంచ టూరిజం స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు . మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి వైద్యానికి, విద్యకు ఎటువంటి లోటు రాకూడదనీ, ధనికులకు ఎటువంటి వైద్యం, విద్య అందుతున్నాయో, అటువంటి విద్య, వైద్యం పేదలకు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా పేదవాడే ప్రభుత్వానికి లోకమని భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. దివంగత నేత వైయస్సార్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గత పాలకులకు చిత్తశుద్ధి లేని కారణంగా పేదలు వైద్యం కోసం అనేక అవస్థలు పడ్డారని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం నూతన ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలను కాగితాలకే పరిమితం చేస్తే తాము వాటిని వేగవంతంగా పూర్తి చేసి పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన మూడు ఆసుపత్రులను వేగంగా పూర్తి చేసి నేడు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. వందల కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేస్తున్నామని, కల్లూరు లో 50 పడకలు, పెనుబల్లి 30 పడకలు, సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రులు నేడు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్యుల కొరత తగ్గించేందుకు వెంటనే అవసరమైన నియామక ప్రక్రియ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్లు ఖర్చు చేస్తూ దాదాపు 25 ఎకరాల విస్తీర్ణంలో 2500 మంది వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇండియా సమీకృత గురుకులాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసామని ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూనే అదనంగా సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు కమీషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు తప్ప పేదలకు ఇండ్లు కట్టలేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, త్వరలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు రాజకీయాలకతీతంగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**కార్పొరేట్‌కు ధీటుగా అనేక సేవలు అందిస్తాం..**

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 64 కోట్ల వ్యయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు నేడు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. సత్తుపల్లి, అశ్వారావు పేట, సమీపంలోని ప్రాంత ప్రజలకు ఇక్కడి 100 పడకల ఏరియా ఆసుపత్రి ఉపయోగ పడుతుందని అన్నారు. సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, కార్పొరేట్‌కు ధీటుగా అనేక సేవలు అందిస్తామని అన్నారు. మంత్రి వర్యుల ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ పద్ధతిన వైద్యుల భర్తీ పూర్తి చేసి ఖాళీ లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ.. ఒకే రోజు 3 ఆసుపత్రులను సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు నామమాత్రపు నిధులు కేటాయించి నిర్మాణాలను మధ్యలోనే వదిలేస్తే, ప్రజా ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అధునాతన వసతులతో ఆసుపత్రులను పూర్తి చేసి ప్రారంభించింది అని అన్నారు. విద్యా, వైద్య రంగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. గతంలో డయాలసిస్ 5 పడకలు మాత్రమే ఉండేవని నేడు వాటిని 10 పడకలకు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సత్తుపల్లి ఆసుపత్రి వైద్యుల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, వివిధ ప్రత్యేక వైద్యులు కూడా సత్తుపల్లి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సలు ఇకనుంచి సత్తుపల్లి నుంచే అందుబాటులో ఉంటాయని, ఈ ఆసుపత్రి ప్రారంభించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌తో మీనాక్షి, మహేష్‌కుమార్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

ఒక అవగాహనకు వచ్చారు.రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడం, పార్టీ బలోపేతంపై చర్చించేందుకు వారంలోగా రాజకీయ వ్యవహారాల కమిటీ (౹ూజ) సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో కేబినెట్ విస్తరణ, జిల్లా స్థాయి కమిటీల నియామకంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకోం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# ఖర్గే సీటుపై రేవంత్ కన్ను

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాట్ కామెంట్స్**

**నియోజకవర్గాల పునర్విభజన చట్టాలు చేసింది కాంగ్రెస్ పార్టీనే**

**బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన అంశంపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీలిమిటేషన్ చట్టాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. 1972లో కాంగ్రెస్ పార్టీ చేసిన డీలిమిటేషన్ వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక లోక్‌సభ సీటు తగ్గిందని మహేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండాలని రాజ్యాంగమే చెబుతోందని, ఆనాడు కాంగ్రెస్ చేసిన పొరపాట్ల వల్లే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం కేవలం 24 శాతానికే పరిమితమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై స్పందిస్తూ.. ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్యతో రిజర్వేషన్లు అమలు చేస్తే మహిళలకు కేవలం 170 సీట్లు మాత్రమే వస్తాయని, అదే సీట్లు పెంచిన తర్వాత అమలు చేస్తే ఆ సంఖ్య 270 దాటుతుందని ఆయన లెక్కలతో వివరించారు. మహిళలకు చట్టసభల్లో సరైన గౌరవం దక్కాలంటే సీట్ల పెంపు అనివార్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచిస్తున్న విధానాలపై మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో సెటైర్లు వేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని 'హైబ్రిడ్ పాలసీని' రేవంత్ రెడ్డి కనిపెట్టారని, దీన్ని తాను 'గాంధీ డీలిమిటేషన్ ప్రాసెస్ అని పిలుస్తానని ఎద్దేవా చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం గురించి రేవంత్ మాట్లాడుతుండటం హాస్యాస్పదమని పేర్కొన్నారు. రాజకీయంగా రేవంత్ రెడ్డి లక్ష్యాలపై మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టి ఇప్పుడు తెలంగాణపై కంటే మల్లికార్జున ఖర్గే సీటుపైనే ఎక్కువగా ఉందని విమర్శించారు. ఖర్గే తర్వాత ఎలాగైనా ఏఐసీసీ (౹ూ×జజ) అధ్యక్ష పదవిని దక్కించుకోవాలనే ప్లాన్‌తోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వింతైన ప్రతిపాదనలు తెరపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అండమాన్ సమీపంలో వలసదారుల పడవ బోల్తా

**మొదటి పేజీ తరువాయి...**

పడింది. ఈ ఘటనలో వందల మంది గల్లంతయ్యారు. వీరిలో 9 మందిని ఇప్పటి వరకు రక్షించారు.

హిందూ మహాసముద్రంలో ఘోర దుర్ఘటన సంభవించింది. రోహింగ్యా శరణార్థులు , బంగ్లాదేశ్ పౌరులతో మలేసియాకు వెళ్తోన్న ఓ పడవ అండమాన్ సముద్రం సమీపంలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో మహిళలు, చిన్నారుల సహా దాదాపు 250 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్, అంతర్జాతీయ వలసల సంస్థ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. దక్షిణ బంగ్లాదేశ్‌లో టేక్‌నాఫ్ ప్రాంతం నుంచి ఏప్రిల్ 4న పడవలో బంగ్లాదేశీయులు, రోహింగ్యా శరణార్థులతో మలేసియాకు బయల్దేరినట్లు పేర్కొన్నారు. మార్గమధ్యంలో భారీ ఈదురు గాలులు, కెరటాల ఉద్ధృతికి ఈ పడవ మునిగిపోయినట్లు వెల్లడించారు.

ఈ పడవలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడా దుర్ఘటనకు కారణమై ఉండొచ్చని వారు తెలిపారు. కాక్స్ బజార్‌లోని శరణార్థుల శిబిరాల్లో తలదాచుకుంటోన్న బాధితులు కనీస జీవన సౌకర్యాల కోసం మలేసియాకు వలస వెళ్తుండగా ఈ ఘోరం చోటుచేసుకుందని ఐరాస అధికారులు పేర్కొన్నారు. మయన్మార్‌కు చెందిన రోహింగ్యాలు 2017లో తమ సైన్యం ఊచకోత నుంచి తప్పించుకుని పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు లక్షలాదిగా తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శిబిరాలు శరణార్థులతో కిక్కిరిసిపోయాయి.

కానీ, ఇటీవల వారి పరిస్థితి మరింత దుర్భరంగా మారడంతో ఇతర ప్రాంతాలకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రాణాలను ఫణంగా పెట్టి సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ సబీర్ అలమ్ సుజాన్ అసోసియేటెడ్ ప్రెస్‌తో మాట్లాడుతూ.. ఏప్రిల్ 9న ముగ్గురు రోహ్యింగాలు, ఆరుగురు బంగ్లాదేశీయుల సహా 9 మందిని ఎంటీ మెఘనా నౌక సాయంతో రక్షించినట్టు తెలిపారు. కానీ, నౌక ఎప్పుడు మునిగిపోయింది? ప్రస్తుత పరిస్థితి ఏంటి? అనేది మాత్రం స్పష్టత లేదు. రక్షించినవారిలో 8 మంది పురుషులు, ఓ మహిళ ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

ఈ సంఘటన బంగ్లాదేశ్ భూభాగం వెలుపల జరిగినందున అధికారిక గాలింపు చర్యల్లో భాగం కాదని, బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ నుంచి ఇండోనేషియాకు వెళ్తున్న ఎంటీ మేఘనా ప్రైడ్ నౌక సిబ్బంది ప్రజలను రక్షించారని ఆ అధికారి తెలిపారు.

"మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో కొనసాగుతున్న హింస కారణంగా రోహింగ్యాలు సురక్షితంగా మయన్మార్‌కు తిరిగి రావడం అనిశ్చితంగా మారిందని, అదే సమయంలో పరిమిత మానవతా సహాయం, అలాగే శరణార్థి శిబిరాలలో విద్య, ఉపాధి అవకాశాలు అంతంతమాత్రంగా ఉండటం వంటివి... వేరే దేశాలలో అధిక వేతనాలు, మెరుగైన అవకాశాల గురించి నకిలీ హామీలు వంటివి రోహింగ్యా శరణార్థులను ప్రమాదకరమైన సముద్ర ప్రయాణాలను ఎంచుకునేలా చేస్తున్నాయి" అని ఐరాస శరణార్థి కమిషన్ అధికారులు అన్నారు.

# ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి

**మొదటి పేజీ తరువాయి...**

చెప్పారు.

**మాతృమూర్తి పేరిట మొక్క నాటాలని మోదీ పిలుపు**

ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, మొదటి వాగ్దానంగా జల సంరక్షణను ప్రస్తావించారు. తర్వాత ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని సూచించిన ప్రధాని, అందులో ఒకటి తమ మాతృమూర్తి పేరిట నాటాలని కోరారు. బహిరంగ, మతపరమైన ప్రాంతాల్లో పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చిరుధాన్యాలు తినడం, నూనె వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన భోజనం చేయడం వంటి ప్రతిజ్ఞలు చేయాలని సూచించారు. యోగా, శారీరక దారుఢ్యం, ప్రకృతికి సేవ చేయడం వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.

**కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం**

అంతకుముందు కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠానికి వెళ్లి అక్కడ గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిచుంచనగిరి మఠం 71వ పీఠాధిపతి బాలగంగాధరనాథ మహాస్వామి స్మృత్యర్థం ఈ ఆలయం నిర్మించారు. తర్వాత అక్కడ జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, సౌందర్య లహరి- శివ మహిమ స్తోత్రం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని ఎఱ దేవెగౌడ, కేంద్ర మంత్రి కుమారస్వామి, శోభా కరంద్లాజే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని ప్రధాన మోదీ వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు దాటిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని వివరించారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి






ఆరాంఘర్ చౌరస్తాలో మానవ హారం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, పోలీసులు... బుద్వేల్ లో ఆర్టీసీ సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు.. హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాందాస్ తేజావత్

### ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాందాస్ తేజావత్

**బుద్వేల్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**

తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితులలో మైనర్లకుద్విచక్రవాహనాలు, కార్లు నడపడానికి ఇవ్వవద్దని ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాండాస్ తేజావత్ అన్నారు. అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో బాగంగా బుధవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆరాంఘర్ చౌరస్తాలో జరిగిన అవగాహన కార్యక్రమాలలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాండాజ్ తేజావత్ పాల్గొని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండ వాహనాలు నడిపితే కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. అనుకోని విదంగా ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ఉండటం వల్ల తలకు ఎలాంటి గాయాలు కావన్నారు. హెల్మెట్ లేకుంటే తలకు గాయాలై ఎమైన కావచ్చన్నారు. కార్లు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. అతి వేగంగా వాహనాలను నడపవద్దన్నారు. జీబ్రా క్రాసింగ్స్ వద్దనే పాదచారులు రోడ్డు దాటాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ను అనుసరించి వాహనదారులు, పాదచారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆరాంఘర్ చౌరస్తాలో రాఘవేంద్ర హై స్కూల్ విద్యార్థులు, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వహించి ట్రాఫిక్ నియమ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజరు క్రిష్ణారెడ్డి, సిబ్బందితో కలసి ట్రాఫిక్ నిబంధనలపై రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ లో ట్రాఫిక్ ఆస్ఐ ఆర్ గణేశ్. రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు మనోజ్, విజయ్, బి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన హ్యాపీ హోమ్స్ కాలనీ ప్రతినిధులు

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి సన్మాణం

**బుద్వేల్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని బుధవారం హప్పీ హోమ్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి ఎస్ విజయభూషణం ఆధ్వర్యంలో పరిసర కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు బుధవారం కలసి సన్మానించారు. రాజేంద్రనగర్ మున్సి పాలిటీగా ఉన్న సమయంలో కమిషనర్గా పనిచేసిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఈ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రతి బస్తీ గురించి, ప్రతి వీధి గురించి సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి క్షుణ్ణంగా తెలుసుననన్నారు. శ్రీనివాస్ రెడ్డిని కలసిన వారిలో హప్పీ హోమ్స్ కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా షఫీ, గోల్డెన్ హైట్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సర్ఫరాజ్ సిద్దిఖీ, జన చైతన్య కాలనీ కి చెందిన జుల్ఫీ, ఫారుఖ్, యాసిన్, ఖాజ తదితరులు ఉన్నారు.



మూసి అభివృద్ధి పనులకు భూ సేకరణ పై రైతులకు వివరిస్తున్న నరసింహారెడ్డి

## బఫర్ జోన్‌లోనే అభివృద్ధి... మూసి నిర్వాసితులకు పూర్తి న్యాయం

### రైతులకు భరోసా... ఎం ఆర్ డి సి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(నమస్తే ఉదయం)**

మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో రైతులకు నివాసితులకు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వివి నరసింహారెడ్డి వెల్లడించారు. మూసీ నది వెంట బఫర్ జోన్ లో మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని మిగతా ప్రాంతాల జోలికి వెళ్లడం లేదని ఆయన స్పష్టం చేశారు. అత్తాపూర్ హైదర్గూడా ఉప్పరపల్లి, రైతులు, నిర్వాసితుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు బుధవారం నరసింహారెడ్డిని కలిసి మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, గాంధీ సరోవర్ ప్రాజెక్టులో తమకు న్యాయం చేయాలని విన్నవించారు. బఫర్ జోన్లో మాత్రమే తమ భూములను తీసుకోవాలని, భూమికి భూమి ఇవ్వాలని, మార్కెట్ విలువను అనుసరించి నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు. ఇందుకు స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో ఎవరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మూసి నదిని పునరుజీవింప చేయడంతో పాటు పవిత్ర స్థలంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్రంగా ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. మూసీ నది నుంచి 50 మీటర్ల వరకు ఉన్న బఫర్ జోన్ లో మాత్రమే అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని మిగతా భూముల జోలికి వెళ్ళమని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలు అక్కర్లేదు అన్నారు. భూమి పరిహారం విషయంలో ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేయడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నిర్వాసితుల కమిటీ సభ్యులు గుమకొండ పెంటా రెడ్డి, ఎం కొమురయ్య, మధు రాజు తదితరులు ఎమ్మార్డీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. మూసీ నది నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని, ప్రాజెక్టు రూపకల్పనలో స్పష్టత ఉండాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డికి లేఖ రాశారు. ఎంపీ సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డి స్పష్టం చేశారు.



ఎం ఆర్ డి సి ఎల్ ఎండి నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న హైదర్ గూడ రైతులు

## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్

**బుద్వేల్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**



రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో బాబు జగ్జీవన్ం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, కమిటీ సభ్యులు, ప్రజలు, దళిత సంఘాల నాయకులందరికి ఉత్సవాల కమిటీ చైర్మన్ విశ్రాంత ఎస్ఐ దాసరి రమేశ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఏప్రిల్ 5వ తేదీన ఆరాంఘర్ బాబు జగ్జీవన్రాం చౌరస్తాలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి, ఏప్రిల్ 14న రాజేం ద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిం చడానికి ఏర్పాట్లు చేసిన జీహెచ్ఎంసీ అధికారులకు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజేం ద్రనగర్, మహేశ్వరం ఎమ్మెల్యేలు టి ప్రకాశ్ గౌడ్, పి సబితా ఇంద్రారెడ్డిలతో పాటు రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ లు సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ముత్తు యాదవ్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు లకు ధన్యవాదాలు తెలియచేశారు.

## చరిత్ర సృష్టించిన నారీ శక్తి

### శేరిలింగంపల్లిలో భారీ 'నారీశక్తి వందన్' పాదయాత్ర

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 15, (నమస్తే ఉదయం)**



బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్

మహిళా సాధికారత దిశగా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కృతజ్ఞతగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గురువారం భారీ నారీశక్తి వందన్ పాదయాత్ర నిర్వహించనున్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరవుతున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన మొదటిసారి నియోజకవర్గానికి విచ్చేస్తుండటంతో శ్రేణుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. వీరితో పాటు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటున్నారు. ఉదయం7 గంటలకు చందానగర్ మున్సిపల్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి ఈ పాదయాత్ర ప్రారంభమై, బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు కొనసాగుతుందని రవికుమార్ తెలిపారు. ఈ విజయోత్సవ పాదయాత్రలో నియోజకవర్గంలోని మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు మరియు అభిమానులు వేలాదిగా తరలిరావాలని రవికుమార్ యాదవ్ కార్యాలయం పిలుపునిచ్చింది. ప్రతి డివిజన్ నుండి కార్యకర్తలు అధిక సంఖ్య హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహిళలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన మోదీ ప్రభుత్వానికి సంఘీభావంగా ఈ యాత్ర నిర్వహిస్తున్నాం. ఇది కేవలం పాదయాత్ర మాత్రమే కాదు, మహిళా శక్తికి దక్కిన గౌరవానికి నిదర్శనం. రవికుమార్ అన్నారు.




దళిత రత్న అవార్డులు తీసుకున్న వారితో నాయకులు


## దళిత రత్న అవార్డులు పొందిన వారికి అభినందనలు

**బుద్వేల్, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంధ్ర భారతి లో మంగళవారం నిర్వహించిన జయంతి ఉత్సవాల లో పలువురికి దళిత రత్న అవార్డులను ఇచ్చి సన్మానించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల నుంచి దళిత రత్న అవార్డులు అందుకున్న వారిలో కె అంతయ్య, బచ్చల రాజు, పామైన ప్రవీణ్ కుమార్, అవునూరి బాబురావు, జాలిగం రాజ్ కుమార్, సన్న జగన్, చేగూరి అనిల్ బాబు, గుమ్మడి కుమార్, కె నర్సింగ్ రావు లు ఉన్నారు. వీరిని రాజేంద్రనగర్ కు చెందిన దళిత నాయకులు వనం నర్సింహ్మ మాదిగ, పి జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం లు అభినందించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి(కేటిదొడ్డి), ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**



గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కొండాపురం గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు.
కొండాపురం గ్రామంలోని పల్లె దవాఖానను-- ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను బుధవారం గ్రామ సర్పంచ్ ఎస్.పవన్ కుమార్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీ మహిళలను ప్రత్యేకంగా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితులను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు మరియు సిబ్బందితో మాట్లాడి, గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలని ఆరోగ్య సిబ్బంది కి తెలియజేశారు



ఉడంగడ్డ లో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమ ంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు గోద పాండు, నాయకులు రావుల భాస్కర్, అడికె జనార్దన్, పి సంతుగౌడ్, బొమ్మరాజు నర్సింహ్మా, సేడెం వెంకటరమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

-బుద్వేల్, నమస్తే ఉదయం



## శేరిలింగంపల్లి జోన్‌లో 99 రోజుల కార్యాచరణ పనులను
# జూన్ 2 లోపు 190 పనులు పూర్తి కావాలి

### వర్షాకాలం ముందే పూడికతీత పనులు పూర్తి చేయాలి
### సిఎస్ఆర్ నిధులతో జంక్షన్ల సుందరీకరణ పనులు పూర్తి చేయాలి
### అధికారుల సీఎంసీ కమీషనర్ సృజన ఆదేశం

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 15, (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా సిఎంసి కమిషనర్ జి. సృజన జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 99 రోజుల ప్రోగ్రాంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న 190 అభివృద్ధి పనులను జూన్ నాటికి పూర్తి చేయాలని ఆమె అధికారులకు డెడ్ లైన్ విధించారు. రోడ్ల మరమ్మతులు ఆక్రమణల తొలగింపు ప్రయాణికులకు కష్టాలు కలగకుండా చూడాలని సూచించారు. ప్రధాన రహదారులకు ఎండ్టు ఎండ్ కార్పెటింగ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. జూన్ 2వ తేదీ నాటికి ఎక్కడా ఒక్క గుంత కూడా కనిపించకుండా మరమ్మతులు పూర్తి చేయాలని రోడ్లపై ఉన్న ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులకు




శేరిలింగంపల్లి జోన్ జరుగుతున్న అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షా సమావేశం మాట్లాడుతున్న సీఎంసీ కమీషనర్ ఇతర అధికారులు.

సూచించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ నాటికీ పూడికతీత పనులను ఏప్రిల్ చివరి నాటికే పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్కను మే చివరి నాటికి తొలగించాలని దోమల నివారణకు ప్రతి 10 రోజులకు ఒకసారి ఫాగింగ్, స్ప్రేయింగ్ జరిగేలా పక్కా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు.

**ప్రభుత్వ ఆస్తుల రక్షణకు 10 రోజుల గడువు**

ప్రభుత్వ ఆస్తులైన పార్కులు క్రీడా ప్రాంగణాలు కమ్యూనిటీ హాళ్ల వివరాలను పక్కాగా సేకరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాలకు 10 రోజుల్లోపు హద్దులు ఏర్పాటు చేసి, ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగానికి సూచించారు.

**ప్రజా సమస్యలపై సత్వర స్పందన**

వీధి దీపాల సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తక్షణమే స్పందించాలని ఆమె హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జంక్షన్ల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. వారానికోసారి పురోగతిపై సమీక్ష ఉంటుందని అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తోపాటు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యూబీడీ, యూసీడీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి



**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా.**

**వైద్యులు, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలి.**

**ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యల పరిష్కారానికి కృషి.**

**గద్వాల జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యే.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(నమస్తే ఉదయం)**

గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కమిటీ సభ్యులు, వైద్యాధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బందిని నిబంధనల ప్రకారం నియమించేందుకు ముందుకెళ్లాలన్నారు. ఆసుపత్రిలో ఆయా విభాగాల వారీగా అవసరమైన పరికరాలు, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆసుపత్రి నిధులను ప్రాధాన్య క్రమంలో వినియోగించాలని సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మెప్మా కు సంబంధించిన అర్బన్ సెల్టర్ హోమ్ నిర్మాణానికి గతంలోనే రూ. కోటికి పైగా నిధులు మంజూరు కావడంతో తగిన స్థలంలో నిర్మించాలన్నారు. సదరన్ సర్టిఫికెట్స్ క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గాంధీ చౌక్ లోని పాత జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో పలు గదులు ఖాళీగా ఉండడంతో అక్కడికి ఆయుష్ ఆసుపత్రిని తరలించేందుకు ఆలోచించాలన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల నుంచి ఇప్పటికి చాలా మంది రోగులు మెరుగైన వైద్య సేవల కోసం కర్నూల్ వెళ్లాల్సి వస్తోందని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందించాలన్నారు. గద్వాల జనరల్ ఆస్పత్రిలో అన్ని శస్త్ర చికిత్సలు చేసేందుకు అవసరమైన వైద్యులు, యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచాల్సి ఉ ఒదన్నారు. గర్భిణీలు ప్రసవాల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే సిజేరియన్లు ఎక్కువగా చేస్తున్నారని, రూ. 30 వేలకు పైగా బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు అధికంగా చేయాలన్నారు. గద్వాల జనరల్ ఆస్పత్రిలో జనరేటర్ల నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల స్థానాలతో పాటు, ఇతర వైద్య సిబ్బందినీ పూర్తి స్థాయిలో నియమించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున రోగులకు మంచి వైద్య సదుపాయాలు కల్పించినప్పుడే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, టీజిఎంఎస్ఐడిసి డిఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, కమిటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భాషిత జూనియర్ కాలేజీ అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: ఎన్ ఎస్ యు ఐ డిమాండ్

**భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలి**

**ఒకే కోడ్ కింద మూడు వేర్వేరు క్యాంపస్లను నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు...?**

**విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న వారిని సహించేది లేదు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**






తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి బుధవారం అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పించారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న బసిష్ట కాలేజీపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భాషిత జూనియర్ కాలేజీ (కోడ్: 59219) యాజమాన్యం ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు, రెండు రిమైండర్లు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యం, అనుమానాస్పద వ్యవహారం అని ఎన్ ఎస్ యు ఐ ఆరోపించింది.

**ఎన్ ఎస్ యు ఐ బయటపెట్టిన కీలక అక్రమాలు**

ఒకే కోడ్ (59219) కింద మూడు వేర్వేరు క్యాంపస్‌లను అక్రమంగా నిర్వహించడం. అనుమతులు లేని, భద్రతా ప్రమాణాలు లేని భవనంలో కాలేజీ నిర్వహణ, భవనంలోని 5వ అంతస్తును వి పి ఓ ఆర్ ఇన్స్టిట్యూట్‌కు అద్దెకు ఇచ్చి వాణిజ్యంగా వినియోగించడం, ఇది బోర్డు నియమాలకు విరుద్ధం, విద్యా వ్యవస్థను ఆర్థిక లాభాల కోసం దుర్వినియోగం చేయడం అంటే విషయాలను బయటపెట్టారు. అనంతరం ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ ఇది సాధారణ తప్పు కాదని, ఇది విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేసే ఒక సుస్థిర అక్రమమని, అధికారులు మౌనం పాటించడం పట్ల తీవ్ర అనుమానాస్పదం వ్యక్తం అవుతుందని అన్నారు.

భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలిఅని, కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కోడ్ కింద బహుళ క్యాంపస్‌ల నిర్వహణపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని అన్నారు.

అక్రమ అద్దె, ఆర్థిక లావాదేవీలపై పూర్తి విచారణ జరపాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

సంబంధిత అధికారులపై ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడుతుందని, బాధ్యులైన అధికారులను బహిర్గతం చేస్తామని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఎన్ ఎస్ యు ఐ స్పష్టం చేసింది.



# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం):**

జిల్లాలో ఇసుక, గ్రావెల్ తరలింపు ప్రక్రియపై డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మైనింగ్, రవాణా, ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖల అధికారులతో బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక, గ్రావెల్ రవాణాకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. కమర్షియల్ (వాణిజ్య), నాన్-కమర్షియల్ (వ్యక్తిగత) అవసరాల కోసం ఇసుక వినియోగంలో కూడా నిర్దిష్ట మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా నిరోధానికి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌ల ద్వారానే ఇసుకను తరలించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి, ఏడీ మైన్స్ విజయ్ కుమార్, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, నీటి పారుదల శాఖ అధికారి ప్రవీణ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సన్మానం చేసిన ఎంఆర్పిఎస్ నాయకులు

# దళితరత్న, దళిత యువరత్న అవార్డు గ్రహీతలకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**

భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న, దళిత యువరత్న అవార్డులను జనగామ ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి వివిధ దశల్లో పాల్గొని ఉద్యమంలో తమ పాత్రను నిర్వర్తించిన ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు సుద్దాల కుమారస్వామికి, 10టీవీ మీడియా ప్రతినిధి ఎంజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల ఆశిష్ కి, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు నగేష్ కి, సామాజిక సేవకులు, యాసారపు కరుణాకర్, సల్ల మహేష్ లకు, ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జనగామ అంబేద్కర్ విగ్రహం ఎదుట శాలువా లతో సత్కరించి స్వీట్ పెట్టీ ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ తెలిపారు. ఈ ఐదుగురు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో వివిధ దశల్లో తమదైన పాత్రను నిర్వర్తించారని, వీరు పీడిత వర్గాల విముక్తి కోసం మహనీయుల మార్గంలో సమాజానికి తమదైన శైలిలో సేవలందించాలని, గౌరవ ప్రదమైన స్థానానికి చేరుకొని ఉన్నతంగా ఎదగాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ తో పాటు మరి కొందరు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.



కేఎల్ హెచ్ యూనివర్సిటీ సమావేశం జ్ఞాపికను అందిస్తున్న సైబరాబాద్ సీపీ రమేష్ తోపాటు ఇతర అధికారులు.

# సోషల్ మీడియా మోజులో పడకండి.. ట్రాఫిక్ రూల్స్ పాటించండి

**కేఎల్హెచ్ యూనివర్సిటీలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సులో విద్యార్థులకు సీపీ డాక్టర్ రమేష్ పిలుపు**

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 15, (నమస్తే ఉదయం)**

ప్రస్తుత యువత సోషల్ మీడియా, సినిమా హీరోలు, ఐపీఎల్ జట్ల మోజులో పడడంతో పాటు వాటి గురించి విపరీతమైన చర్చలు చేస్తోంది. కానీ మనం అభిమానించే ఆ సెలబ్రిటీలు ఎప్పుడైనా మన క్షేమం గురించి మాట్లాడారా? కేవలం మీ కుటుంబ సభ్యులు సమాజం మాత్రమే మీ బాధ్యతను భద్రత కోరుకుంటారని సైబరాబాద్ పోలీసు కమీషనర్ డాక్టర్. రమేష్ వివరించారు. కాబట్టి ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీపీ పేర్కొన్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ పరిధిలోని కేఎల్ హెచ్ యూనివర్సిటీ విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మొబైల్ బానిసలు కావద్దు సీపీ విద్యార్థులను కోరారు. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని మనం దాని బానిసలం కాకూడదని హితవు పలికారు. వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వాడకాన్ని పూర్తిగా పక్కన పెట్టాలని సూచించారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు. కన్నీరు పెట్టించిన విద్యార్థుల అనుభవాలు సదస్సులోభాగంగా సీపీ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే వేదనను పలువురు విద్యార్థులు పంచుకున్నారు. 2001లో మా నాన్నగారు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయారు. ఆ ఒక్క సంఘటన మా కుటుంబ జీవితాన్నే మార్చేసింది. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, ముందే జాగ్రత్త పడటం ఎంతో ముఖ్యం ప్రయాణంలో వేగం కంటే ప్రాణం హెల్మెట్ ధరించడం, చిన్ స్ట్రాప్ పెట్టుకోవడం వంటి చిన్న జాగ్రత్తలే మనల్ని కాపాడతాయని నా అనుభవం ద్వారా తెలుసుకున్నాను. మనం బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో మన కోసం ఎదురుచూసే తల్లిదండ్రులను గుర్తుంచుకోవాలి. చిన్న నిర్లక్ష్యం కుటుంబానికి తీరని లోటును మిగిల్చుతుంది. తమ అనుభవాలను ధైర్యంగా పంచుకున్న విద్యార్థులను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ ఏసీపీ సిహెచ్. శ్రీధర్, కే ఎల్ హెచ్ ఎల్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులందరితో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.




ఏఎంసి గేటు ముందు ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

# జనగామ వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**ఏఎంసి గేటు ముందు రైతు సంఘం ధర్నా**

**రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని చైర్మన్, కార్యదర్శి హామీ**

**అమలు చేయకుంటే మార్కెట్ కార్యాలయం ముట్టడిస్తాం**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది సాయన్న, కార్యదర్శి సొప్పరి సోమయ్య**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (నమస్తే ఉదయం)**

: జనగామ జిల్లా కేంద్రంలో గత వారం రోజులుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనందున వెంటనే ఏర్పాటు చేసి రైతుల వద్ద ధాన్యమును కొనుగోలు చెయ్యాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది సాయన్న, కార్యదర్శి సొప్పరి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున ఏఎంసి గేటు ముందు ధర్నా చేశారు. వారం రోజులుగా జనగామ జిల్లా కేంద్ర వ్యవసాయం మార్కెట్లో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 2386 రూపాయలు ప్రభుత్వం ధర నిర్ణయించిన దాని కంటే ప్రైవేటు వ్యాపారులు 1500 నుంచి 1800 రూపాయలకు మించి కొనడం లేదని, అతి తక్కువ ధరకు తాను పండించిన పంటను అమ్మడం ఇష్టం లేని రైతులు బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించా రు. ఈ ధర్నాలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఆది సాయన్న, కార్యదర్శి సొప్పరి సోమయ్యలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో రెండు సెంటర్లను ఏర్పాటు చేసే వారని, కానీ ఇప్పటికి రైతులు పెద్ద ఎత్తున ధాన్యం మార్కెట్కు తీసుకొస్తున్న ప్రభుత్వం పట్టించుకోనందున, ప్రైవేట్ వ్యాపారుల చేతుల్లో అతి తక్కువ ధరలకు తన సరుకును అమ్ముకోవడం ఇష్టం లేని రైతులు ఆందోళన పడటం రైతుల బాధలు ప్రభుత్వము అధికారులు గుర్తించక పోవడం చాలా బాధాకర మని, రైతు సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ కి మెమోరాడం కూడా ఇవ్వడం జరిగిందని వివరించారు. ఎందుకు మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేకపోతున్నారో ఎవరికి అర్థం కావడం లేదని, రైతుల పై నిర్లక్ష్యాన్ని తమ రైతు సంఘం సహించదని, రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, మార్కెట్ కార్యదర్శి రైతులను దగ్గరికి వచ్చి రెండు రోజులలో ఎట్టి పరిస్థితుల్లోనైన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోతే స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతూరు సుగుణమ్మ, చామకూర యాకూబ్, గుండెల్లి రాజు, భూమల్ల ఐలయ్య, బుడిగ వీరస్వామి, బిజీగం చంద్రయ్య, యాదలక్ష్మి, మోటి శ్రీనివాస్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ం

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733